షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL/2023/89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక

సంపుటి : 1 సంచిక : 333 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ సోమవారం 13 జనవరి 2025 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 333 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 21 October 2024 PAGES : 8 PRICE : 5/-

# ఏం చేద్దాం?



## సొంతిళ్లు ఉన్నా ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తులు


## అనర్హుల నుంచే భారీగా దరఖాస్తులు

## అయోమయంలో అధికారులు!

- అనర్హులు పెద్ద ఎత్తున దరఖాస్తులు చేసుకోవడంతో అర్హులు ఆందోళన చెందుతున్నారు
- కొందరు అధికార పార్టీ నాయకుల చుట్టూ తిరుగుతూ దరఖాస్తు విషయాన్ని ప్రస్తావిస్తున్నారు
- గ్రామాలు, పట్టణాల్లో సొంతిల్లు ఉన్నప్పటికీ లేవని పలువురు దరఖాస్తులు

హైదరాబాద్

గతేడాది నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తులు చేసుకున్న వారిలో అర్హుల కంటే అనర్హులే ఎక్కువగా ఉన్నట్లు గుర్తించారు. గ్రామాలు, పట్టణాల్లో సొంతిల్లు ఉన్నప్పటికీ లేవని పలువురు దరఖాస్తులు చేసుకున్నట్లు సర్వేలో బయటపడుతోంది. సర్వేయర్లు కొళ్ల ఇళ్లను మంజూరు చేసేందుకు గత నెల నుంచి దరఖాస్తులు చేసుకున్న వారి దగ్గరకు వెళ్లి పరిశీలించగా సొంతిళ్లు ఉన్నా దరఖాస్తులు చేసుకున్నట్లు గుర్తించారు. నారాయణపేట జిల్లా ధన్వాడలో ఇందిరమ్మ ఇళ్లను శిక్షణ కలెక్టర్ పరిశీలించారు. ఈ పట్టణంలో మొత్తం 3,043 ఇళ్లు ఉన్నాయి. ఇందులో ఆస్తి పన్ను చెల్లించేవి 2,053 మాత్రమే. అంటే 990 ఇళ్లు పడిపోయినవి లేదా పునాదికే పరిమితమైనవే ఉన్నాయని తెలుస్తుంది. అయితే ఇందిరమ్మ ఇళ్లకు మాత్రం 2486 దరఖాస్తులు వచ్చాయి. అంటే కొందరు సొంతిళ్లు ఉన్నా ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తులు చేశారని తెలుస్తుంది. జిల్లాలోని అన్ని గ్రామాల్లో ఇదే పరిస్థితి కనిపిస్తుంది. అనర్హులే ఎక్కువగా దరఖాస్తులు చేసుకున్నట్లు తెలుస్తుంది. నారాయణపేట జిల్లా వ్యాప్తంగా మూడు మున్సిపాలిటీలు, 11 మండలాల నుంచి మొత్తం 1,48,780 దరఖాస్తులు వచ్చాయి. కానీ ఇక్కడ 1,24,877 కుటుంబాలు, అలాగే 1,38,111 రేషన్ కార్డులు ఉన్నాయి. వీటి కన్నా ఎక్కువ ఇళ్ల కోసం దరఖాస్తులు వచ్చాయి. కుటుంబాలు, రేషన్ కార్టుల వివరాలు పాతవి, - మిగతా 3లో



## పాలనకు ఎలక్షన్ కోడ్

## ఆటంకం అనడం తప్పు

- దానివల్లే స్వేచ్ఛాయుత ఎన్నికలు!
- ఎన్నికల కోడ్‌ను తప్పుపట్టడం సరికాదన్న ఎన్నికల సంఘం
- దానివల్లే స్వేచ్ఛాయుత ఎన్నికలు జరుగుతాయని వెల్లడి
- 2023 మార్చిలోనే లా కమిషన్‌కు తెలిపిన ఈసీ

## తెలంగాణ ప్రపంచంతో

# పోటీ పడాలి

- పార్టీతో సంబంధం లేదు
- ఎవరి సలహాలనైనా స్వీకరిస్తా
- సీఎం రేవంత్ రెడ్డి
- మాజీ గవర్నర్ విద్యాసాగర్‌రావు ఆత్మకథ 'ఉనిక' పుస్తకాన్ని ఆవిష్కరించిన రేవంత్
- తనకు ఎలాంటి భేషజాలు లేవు
- త్వరలో తెలంగాణలో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తాం
- విద్యార్థి రాజకీయాల్లో సిద్ధాంత పరమైన రాజకీయాలు లోపించాయి
- విద్యార్థి రాజకీయాలను తెలంగాణలో ప్రోత్సహించాలి



హైదరాబాద్

మాజీ గవర్నర్ సీహెచ్ విద్యాసాగర్‌రావు అనుభవం రాష్ట్రానికి చాలా అవసరమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. తనకు ఎలాంటి భేషజాలు లేవని, ఎవరి సలహాలనైనా స్వీకరిస్తానని సభలో ప్రసంగిస్తూ చెప్పారు. విద్యాసాగర్‌రావు ఆత్మకథ 'ఉనిక' పుస్తకాన్ని ఆవిష్కరించిన అనంతరం రేవంత్ రెడ్డి మాట్లాడారు. "విపక్ష నేతలైనా అవసరం ఉన్నచోట వారి అనుభవాన్ని వినియోగించుకుంటాం. తెలంగాణ ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా ఎదగడానికి నిరంతరం కృషి చేస్తున్నాం. మెట్రో, రీజనల్ రింగ్‌రోడ్డు నిర్మాణాల విషయాలపై కేంద్రం సహకరించాలని ప్రధానమంత్రి మోదీని కోరాను. కేంద్రం సహకరిస్తేనే రాష్ట్రాల అభివృద్ధి త్వరగా పరిపూర్ణమవుతుంది. - మిగతా 3లో



## ట్రంప్ ప్రమాణస్వీకారానికి

## ఎస్.జైశంకర్

- డొనాల్డ్ ఎస్.ట్రంప్ ప్రమాణస్వీకారానికి విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ భారత్ తరఫున హాజరవుతున్నారు
- అమెరికా అధ్యక్షుడుగా ట్రంప్ ఎన్నిక కావడం ఇది రెండోసారి
- ఆ దేశ 45వ అధ్యక్షుడిగా 2017 జనవరి నుంచి 2021 జనవరి వరకూ ఆయన తొలిసారి పగ్గాలు చేపట్టారు.


# తగ్గేదిలే!

- హైటెక్ సెటప్‌తో స్టేడియం తలపించేలా బరులు
- కోట్లలో కోళ్ల పందేలు
- సంక్రాంతి సందడి జోరందకుంది
- తగ్గేదేలా అనే రేంజ్‌లో హైటెక్ బరులను సిద్ధం
- ఎవరు ఔనన్నా కాదన్నా కొక్కొరోకో పందాలాట ఆగేదేలేదంటున్నారు.
- సంప్రదాయం కోసమే పందాంటున్నారు పందెంరాయుళ్లు
- ఆంధ్రాలో జరుగుతున్న కోడి పందాలకు తెలంగాణ నుంచి బరిలోకి దిగుతున్న వైనం



ఏలూరు / హైదరాబాద్

సంక్రాంతి సందడి జోరందకుంది. తగ్గేదేలా అనే రేంజ్‌లో హైటెక్ బరులను సిద్ధం చేస్తున్నారు. కోర్టు ఆదేశాలతో బరులపై కొరడా ఝులిపిస్తున్నారు పోలీసులు. ఎవరు ఔనన్నా కాదన్నా కొక్కొరోకో పందాలాట ఆగేదేలేదంటున్నారు. ఏకంగా స్టేడియాన్ని తలపించేలా హంగు ఆర్భాలు చేస్తున్నారు. వానొచ్చినా సరే ఆట కొనసాగేలా రూఫ్ టాప్ బరి చుట్టూరా స్క్రీన్లు లైవ్ - మిగతా 3లో




## ఛత్తీస్‌గఢ్‌లోని భారీ ఎన్‌కౌంటర్

- ముగ్గురు నక్సల్స్ హతం
- ఈ ఏడాది ఇంతవరకూ 12 మంది నక్సల్స్ హతం
- ఆటోమేటిక్ ఆయుధాలు, పేలుడు పదార్థాలను కూడా ఘటనా స్థలి నుంచి స్వాధీనం

## రైతుల్ని కాంగ్రెస్ ప్రభుత్వం

# నట్టేట ముంచింది

### యువతకు స్ఫూర్తి వివేకానందుడు



షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట మండల ప్రతినిధి జనవరి 12: యువతకు స్ఫూర్తి మార్గదర్శి, భారతదేశ ఔన్నత్యాన్ని, ప్రపంచ దశదిశలా చాటిన చైతన్య మూర్తి స్వామి వివేకానందుడు అని ఎల్లారెడ్డి పేట మాజీ జడ్పీటీసీ చీటి లక్ష్మణ్ రావు పేర్కొన్నారు.

వివేకానందుడి జయంతి సందర్భంగా ఎల్లారెడ్డి పేట మండల కేంద్రంలోని మాజీ జడ్పీటీసీ కార్యాలయంలో స్వామి వివేకానందుని చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ చీటి లక్ష్మణ్ రావు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అందె సుభాష్, మాజీ జడ్పీ కో ఆప్షన్ సభ్యులు చాంద్ పాషా, దేవరాజు, నాగరాజు, సుధాకర్, ప్రమోద్, ఆశీర్వాదం, బంటి, రాము తదితరులు పాల్గొన్నారు.

# టాఫీలు, క్యాండీల అమ్మకాలను దెబ్బకొట్టిన యూపీఐ లావాదేవీలు

కొత్త ఆవిష్కరణలు పాత తరం వస్తువుల తయారీని దెబ్బతీస్తుంటాయి. ఇది వ్యాపారంలో అందరికీ తెలిసిన విషయమే. ఉదాహరణకు ఎల్‌సీడీ ఎల్‌ఈడీ ఫ్లాట్ ప్యానెళ్ల ఆవిష్కరణ తర్వాత పాత డబ్బా టీవీలు అటకెక్కాయి. టేప్ రికార్డర్లను సీడీ, డీవీడీ ప్లేయర్లు దెబ్బకొట్టగా, స్మార్ట్ ఫోన్లు సీడీ ప్లేయర్లతో పాటు అనేక పరికరాలను దెబ్బకొట్టాయి. కాలక్రమంలో ఇది సహజం. అయితే నగదు చెల్లింపుల విషయంలో వచ్చిన ఓ ఆవిష్కరణ ఓ పరిశ్రమను దారుణంగా దెబ్బకొట్టింది. అదే యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ నగదు చెల్లింపుల విషయంలో భారత్‌లో జరిగిన ఈ ఆవిష్కరణ ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా మన్ననలు పొందుతోంది. ఆ విషయం పక్కనపెడితే.. యూపీఐ సేవలు అందుబాటులోకి వచ్చాక టాఫీలు, క్యాండీలు, చిన్న చిన్న చాక్లెట్ల వ్యాపారం దారుణంగా దెబ్బతిన్నది. అదెలా అంటే!

కిరాణా షాపులు, పాన్ డబ్బాలు, కూల్ డ్రింక్ స్టాళ్లు, హోటళ్లు, రెస్టారెంట్లు సహా సూపర్ మార్కెట్లలో ఏవైనా వస్తువులు తీసుకున్నప్పుడు నగదు రూపంలో వాటి ధరకు సరిపడా చెల్లించే అవకాశం ఉండదు. ఉదాహరణకు ఏదైనా వస్తువు ధర రూ. 296 అయితే మనం రూ. 300కు సరిపడా నోట్లను దుకాణదారుడికి ఇస్తుంటాం. ఆ వ్యాపారి మిగిలిన రూ. 4కు చిల్లర ఉంటే ఇస్తాడు. లేదంటే "చిల్లర లేదు – టాఫీ లేదా క్యాండీ తీసుకోండి" అంటూ ఒక్కొక్కటి ఒక రూపాయి విలువ కల్గిన 4 టాఫీలను చేతిలో పెట్టేవారు. చిల్లర ఉన్నా సరే.. వ్యాపారులు వీటిని కస్టమర్లకు అంటగట్టేవారు. తద్వారా వీటి అమ్మకాల ద్వారా కూడా వారికి లాభం వచ్చేది.

ఇటు కస్టమర్లు సైతం "సర్లే.. చిల్లర లేదు కదా" అనుకుంటూ వాటిని తీసుకుని జేబులో వేసుకోవడం అలవాటు చేసుకున్నారు. ఇలా చిల్లర నాణేలకు బదులుగా టాఫీలను ఇవ్వడం చూడ్డానికి చిన్నదిగా కనిపించినా వేల కోట్ల మొత్తంలో వ్యాపారం సాగేది. ఒక దుకాణంలో రోజు మొత్తంలో వందల నుంచి వేల రూపాయల విలువైన టాఫీలు, క్యాండీలు ఇలా అమ్ముడుపోతుండేవి. కానీ ఇదంతా గతం. ఎందుకంటే ఇప్పుడు భారతదేశంలో నగదు లావాదేవీల స్థానాన్ని డిజిటల్ లావాదేవీలు ఆక్రమించాయి. అవే ఇప్పుడు టాఫీ పరిశ్రమను దారుణంగా దెబ్బకొట్టాయి.

ఎందుకంటే.. యూపీఐ విధానం ద్వారా బిల్లు ఎంతైతే అంతే మొత్తంలో చెల్లించే అవకాశం ఉంది. ఇంకా చెప్పాలంటే పైసాతో సహా కచ్చితమైన మొత్తంలో యూపీఏ ద్వారా




పేమెంట్ చేయవచ్చు. దీంతో చిల్లర లేదు అని సాకు చూపుతూ టాఫీలను, క్యాండీలను అవసరం లేకున్నా అంటగట్టే పరిస్థితి లేకపోయింది.

**బిలియన్ల కొద్దీ డిజిటల్ లావాదేవీలు**

ఒకప్పుడు భారత్ వంటి దేశంలో డిజిటల్ లావాదేవీలు సాధ్యమా అని కాంగ్రెస్ పార్టీకి చెందిన పి. చిదంబరం వంటి నేతలు హేళన చేశారు. "కూరగాయలు అమ్ముకునే వ్యక్తులు 'పాయింట్ ఆఫ్ సేల్' మెషీన్లను పెట్టుకుని కూర్చుంటారా?.. ఒకవేళ కూర్చొన్నా వారికి ఇంటర్నెట్ సదుపాయం ఉంటుందా? పెద్దగా చదువుకోనివారు ఇలాంటి లావాదేవీలు చేయగలరా?" అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. కానీ 5జీ ఇంటర్నెట్ సదుపాయం, స్మార్ట్ ఫోన్ల వాడకం పెరగడమే కాదు.. వాటితో పాటు డిజిటల్ లావాదేవీలు నానాటికీ పెరిగాయి. అందులోనూ యూపీఐ విధానం ప్రపంచంలోనే సరికొత్త చరిత్రను సృష్టించింది. కూరగాయలు అమ్మేవారే కాదు, చెప్పులు కుట్టేవారు.. చివరకు భిక్షాటన చేసేవారు సైతం %ు=% కోడ్ చూపిస్తూ డిజిటల్ పేమెంట్లను స్వీకరిస్తున్నారు. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా డేటా ప్రకారం గత నెల (డిసెంబర్, 2024)లో జరిగిన యూపీఐ లావాదేవీలు సంఖ్య 16.73 బిలియన్లు. అంతకు ముందు నెల 15.28 బిలియన్ల యూపీఐ ట్రాన్సాక్షన్లు జరిగాయి.

ఓ అంచనా ప్రకారం దేశవ్యాప్తంగా 13 మిలియన్ల కిరాణా దుకాణాలు ఉన్నాయి. ఇన్ని దుకాణాల్లో ఇదివరకటిలా నగదు లావాదేవీలు జరిగినప్పుడు అమ్ముడుపోయే టాఫీలు, క్యాండీలు ఇప్పుడు దాదాపు లేకుండా పోయాయి. ఎవరైనా పిల్లలు వాటిని కోరుకుని కొనుక్కుంటే తప్ప టాఫీలు, క్యాండీలు అమ్ముడుపోవడం లేదు. యూపీఐ రాకముందు టాఫీలు, క్యాండీలు తయారు చేసే బడా కంపెనీలు మార్స్, నెస్లే, పార్లే, ఏడాదికేడాది తమ వ్యాపారంలో వృద్ధిని చూశాయి. కానీ ఇప్పుడు ఏడాదికేడాది ఆ వృద్ధి తిరోగమనంలోనే కనిపిస్తోంది. దీనంతటికీ కారణం యూపీఐ. నగదు రహిత లావాదేవీల్లో యూపీఐ వాటా కూడా ప్రతియేటా పెరుగుతోంది. 2022–23 ఏడాదిలో నగదు రహిత (డిజిటల్) రిటెయిల్ లావాదేవీల్లో యూపీఐ వాటా 73.17 శాతం. యూపీఐ కాకుండా క్రెడిట్, డెబిట్ కార్డుల ద్వారా జరిపే డిజిటల్ చెల్లింపుల్లోనూ కచ్చితమైన మొత్తాన్ని చెల్లించే అవకాశం ఎలాగూ ఉంటుంది. మొత్తంగా డిజిటల్ పేమెంట్ విధానం టాఫీ, క్యాండీ పరిశ్రమను దారుణంగా దెబ్బతీస్తోంది.

# ట్రంప్ ప్రమాణస్వీకారానికి ఎస్.జైశంకర్

**న్యూఢిల్లీ:** అమెరికా అధ్యక్షుడుగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ జనవరి 20 ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి భారతదేశం తరఫున కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ హాజరుకానున్నారు. ఈ సందర్భంగా అమెరికా కొత్త పాలనాధికారులతో పాటు వివిధ దేశాల అధినేతలతో జైశంకర్ చర్చలు జరిపే అవకాశాలున్నట్టు విదేశాంగ శాఖ ఆదివారంనాడు ఒక ప్రకటనలో తెలిపింది. ట్రంప్–వాన్సె ఇనాగరల్ కమిటీ ఆహ్వానం మేరకు 47వ దేశాధ్యక్షుడుగా డొనాల్డ్ ఎస్.ట్రంప్ ప్రమాణస్వీకారానికి విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ భారత్ తరఫున హాజరవుతున్నారని ఎంఈఏ తెలిపింది. అమెరికా అధ్యక్షుడుగా ట్రంప్ ఎన్నిక కావడం ఇది రెండోసారి. ఆ దేశ 45వ అధ్యక్షుడిగా 2017 జనవరి నుంచి 2021 జనవరి వరకూ ఆయన తొలిసారి పగ్గాలు చేపట్టారు. గత నవంబర్‌లో జరిగిన అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డెమోక్రటిక్ అభ్యర్థి



కమలా హారిస్‌పై రిపబ్లికన్ అభ్యర్థిగా ట్రంప్ విజయం సాధించారు. అమెరికా క్యాపిటల్ భవనంలోని వెస్ట్ ఫ్రంట్ ప్రాంతం వేదకగా ట్రంప్ ప్రమాణస్వీకారం చేయనున్నారు. ప్రపంచ దేశాల నేతలు ఈ కార్యక్రమానికి హాజరవుతున్నారు.

జైశంకర్ గత పర్యటన

కాగా, దీనికి ముందు గత డిసెంబర్ 24 నుంచి 29 వరకూ జైశంకర్ అమెరికాలో అధికార పర్యటన జరిపారు. నేషనల్ సెక్యూరిటీ అడ్వైజర్‌గా ట్రంప్ నామినీ మైఖేల్ వాల్ట్స్‌ను కలుసుకున్నారు. ట్రంప్ కొత్త అడ్మినిస్ట్రేషన్, భారత ప్రభుత్వం మధ్య జరిగిన తొలి అత్యున్నత స్థాయి సమావేశం ఇది. ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు, అంతర్జాతీయ అంశాలతో సహా పలు అంశాలపై జైశంకర్, వాల్ట్స్ ఈ సమావేశంలో చర్చించారు.

# పాలనకు ఎలక్షన్ కోడ్ ఆటంకం అనడం తప్పు

ఎన్నికల కోడ్‌పై అభ్యంతరం తెలుపుతూ జమిలి ఎన్నికల రాజ్యాంగ సవరణ బిల్లులో చేసిన పలు ప్రతిపాదనలను కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) తిరస్కరించింది. ఎన్నికల కోడ్ అమలైతేనే స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియ జరుగుతుందని పేర్కొంది. ఎన్నికల నియమావళి వల్ల ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో ప్రభుత్వ పాలనాపరమైన స్తబ్దత ఏర్పడుతుందని రాజ్యాంగ సవరణ బిల్లులో ప్రతిపాదించడాన్ని తప్పుపట్టింది. ఈమేరకు తమ స్పందనను 2023 మార్చిలోనే లా కమిషన్‌కు ఈసీ సమర్పించింది. ఈ అంశంపై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ సారథ్యంలోని జమిలి ఎన్నికల కమిటీకి కూడా ఎన్నికల సంఘం అప్పట్లో ఒక నివేదికను అందించింది. పదేపదే ఎన్నికలు జరిగితే పదేపదే ఎన్నికల కోడ్ అమలవుతుంది. అలాంటి సమయాల్లో ప్రభుత్వ విధానాల అమలు తాత్కాలికంగా నిలిచిపోతుంటుంది. ఈ పరిస్థితి తలెత్తకుండా ఏం చేయొచ్చు అనే దానిపై కేంద్ర ఎన్నికల సంఘం అభిప్రాయాన్ని లా కమిషన్ సేకరించినట్లు తెలిసింది.

**లా కమిషన్‌కు ఈసీ ఫీడ్‌బ్యాక్**

అన్ని పార్టీలను సంప్రదించిన తర్వాతే ఎన్నికల కోడ్‌ను అమల్లోకి తెస్తాం. ఆయా పార్టీల సమన్వయంతోనే దాన్ని అమలు చేస్తాం. ఎన్నికల కోడ్ అమలుతో రాజకీయ పార్టీలు, ప్రజలకు ఎన్నికల ప్రక్రియపై విశ్వాసం పెరుగుతుంది. సాధ్యమైనంత తక్కువ కాలం పాటే ఎన్నికల కోడ్ అమల్లో ఉండేలా ఎన్నికల సంఘం జాగ్రత్తలు తీసుకుంటుంది. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన తేదీకి, పోలింగ్ తేదీలకు పెద్దగా గ్యాప్ ఉండకుండా ఈసీ పక్కా ప్రణాళిక రచిస్తుంది.

ఎన్నికల కోడ్ గురించి బిల్లులో ఏముంది?



జమిలి ఎన్నికల విధానంతో ముడిపడిన రెండు రాజ్యాంగ సవరణ బిల్లులపై ప్రస్తుతం సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) సమగ్ర అధ్యయనం చేస్తోంది. ఈ తరుణంలో ఎన్నికల కోడ్ అంశంపై కేంద్ర ఎన్నికల సంఘం(ఈసీ) గతంలో స్పందించిన వివరాలు తెరపైకి రావడం గమనార్హం. జమిలి ఎన్నికలకు సంబంధించిన రాజ్యాంగ సవరణ బిల్లులో ఎన్నికల కోడ్ గురించి ముఖ్యమైన అంశాలను ప్రస్తావించారు. "ఎన్నికలు జరగనున్న ప్రాంతాల్లో ఎలక్షన్? కోడ్‌ను అమలు చేస్తే అభివృద్ధి కార్యక్రమాలు, రోజువారీ జరగాల్సిన ప్రభుత్వ కార్యకలాపాలకు ఆటంకం కలుగుతుంది. ఎన్నికల కోడ్ అమలు వల్ల ఇతరత్రా విధుల్లో ఉన్న ప్రభుత్వ సిబ్బందికి ఎన్నికల విధుల కేటాయింపునకు సంబంధించిన నిర్ణయాలు క్లిష్టతరంగా మారుతాయి. అవసరమైన సందర్భాల్లో ఎన్నికల సిబ్బంది విధులను నిర్వర్తించాల్సి వ్యవధిని పొడిగించడం సాధ్యపడదు" అని ఒక జమిలి ఎన్నికల బిల్లులో పొందుపరిచారు.

## వివేకానందుని బోధనలు యువతకు మార్గదర్శకం





**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి క్రైమ్ ప్రతినిధి జనవరి 12:** భారతదేశ కీర్తి పతాకాన్ని విశ్వవ్యాప్తం చేసిన స్వామి వివేకానంద బోధనలు యువతకు మార్గదర్శకాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు స్వామి వివేకానందుని జయంతి పురస్కరించుకొని ఆదివారం కోరుట్ల నియోజకవర్గం మెట్ పల్లి పట్టణంలోని వివేకానందుని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ స్వామి వివేకానందుడు భారత జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పారని సమాజంలో యువత నైతిక విలువలతో పాటు దేశభక్తిని పెంపొందించుకోవాలని బోధనలు చేసిన వివేకానందుడు నేటి యువతకు స్ఫూర్తి దాయకమని అన్నారు .ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తో పాటు మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు మార్గం గంగాధర్ బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి అంజిరెడ్డి వెలుముల శ్రీనివాసరావు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

## పాలకుర్తి లో గ్రామీణ క్రీడలు కబడ్డీ క్రీడోత్సవాలు

కబడ్డీ ఆట ను ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి




**షణ్ముఖ వెలుగు పాలకుర్తి ప్రతినిధి జనవరి 12:** పాలకుర్తి మండల కేంద్రంలో యువ చైతన్య యూత్ ఆధ్వర్యంలో 11 వ వార్షికోత్సవ సందర్భంగా




ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి గ్రామీణ కబడ్డీ క్రీడోత్సవాలు నిర్వహించడం జరిగినది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని కబడ్డీ పోటీలను ప్రారంభించిన తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమాండ్ల తిరుపతి రెడ్డి .కబడ్డీ పోటీల ప్రారంభోత్సవంలో పాల్గొని మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో కనుమరుగవుతున్న క్రీడలను ప్రోత్సహిస్తూ యువ చైతన్య యూత్ ఆధ్వర్యంలో ఈ పోటీలను నిర్వహించడం సంతోషమని గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడం వారిలో ప్రతిభను గుర్తించి ఇలాంటి ప్రోత్సాహక పోటీలు నిర్వహించడం మంచి సందర్భమని ఈ సందర్భంగా యూత్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అధికారులు యూత్ సభ్యులు క్రీడాకారులు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయి.

– సీసి కెమెరాలు ను ప్రారంభించిన తోటకూర వజ్రేష్ యాదవ్.






**షణ్ముఖ వెలుగు,సిటీ ప్రతినిధి జనవరి 12:** మేడ్చల్ నియోజకవర్గం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 23వ డివిజన్ లో స్థానిక కార్పొరేటర్ రాసాల వెంకటేశ్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 200 సీసీ కెమెరాల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా టీ పీసీసీ ఉపాధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలి పెద్ది సుధీర్ రెడ్డి, బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ తో కలిసి సీసీ కెమెరాలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్, ఫెడరేషన్ చైర్మన్ రాపోలు రాములు, బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ హరినాథ్ రెడ్డి,కార్పొరేటర్లు, కంటెస్టెడ్ కార్పోరేటర్లు సీనియర్ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు దూడ శ్రీకాంత్ గారి
# ఆధ్వర్యంలో ప్రియాంక గాంధీ గారి జన్మదిన వేడుకలు

**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ రూరల్ ప్రతినిధి జనవరి 12:** హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వొడితల ప్రణవ్ గారి ఆదేశానుసారం కమలాపూర్ బస్టాండ్ కూడలిలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు దూడ శ్రీకాంత్ గారి ఆధ్వర్యంలో వయనాడ్ ఎంపి ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా కేక్ కట్ చేసి నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ప్రియాంక గాంధీ కాంగ్రెస్ పార్టీ ప్రతీ గెలుపు లో తన నాయకత్వ పటిమతో అనేక విజయాలను అందిస్తుందని అన్నారు. 2004 నుంచి పార్టీలో స్టార్ క్యాంపెయినర్ గా ప్రతీ రాష్ట్రంలో క్షేత్ర స్థాయిలో పర్యటించి కార్యకర్తల చైతన్యానికి స్ఫూర్తిని అందిస్తూ పార్టీలో నూతన ఒరవడిని సృష్టించిన ఘనత ప్రియాంక గాంధీ దని కొనియాడారు. ఉక్కు మహిళ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ రూపంలో ఉన్న ప్రియాంక గాంధీ ఇందిరమ్మ సేవలను, ఇందిరమ్మ ఆలోచనలను విధానాలను ఇప్పటికీ మర్చిపోకుండా తను అదే విధంగా వ్యవహరిస్తున్నారని, ప్రతీ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి అండగా నిలుస్తుందని చెప్పారు. పార్లమెంటులో సైతం ప్రవేశించిన ప్రియాంక అన్న చెల్లెల జోడీ ప్రత్యర్థి పార్టీలకు తగిన గుణపాఠం చెప్పేందుకు ఇద్దరి నాయకత్వం బలంగా ఉందని, దేశానికి నెహ్రూ, గాంధీ, ఇందిరమ్మ, రాజీవ్ గాంధీ వారసులుగా వారి నాయకత్వంతో పార్టీకి తిరుగు లేదని నాయకులు అన్నారు.



ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండపు చరణ్ పటేల్ బాలసాని రమేష్ బొల్లం రాజిరెడ్డి వాసాల శ్రీనివాస్ అసెంబ్లీ సెక్రటరీ ఆడెపు శ్రీకాంత్ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చీరాల రోహిత్, కుక్కల కుమార్ ,ప్రధాన కార్యదర్శులు పుల్ల వెంకటేష్, గాలిబ్ నవీన్ ,కార్యదర్శి మొగిలిచర్ల శ్రీనివాస్, సెక్రెటరీ ఎండి ఆసిఫ్, మిల్కూరి అరవింద్, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండ తిరుపతి ,చిలువేరు రవి పెరుమాళ్ళ పరశురాం, దాసి శంకర్ రమేష్, కృష్ణమూర్తి పుల్ల శోభన్, మొండేద్దుల నాగరాజు సత్యపాల్, నాగరాజ్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు,

## ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధికారులతో
# పిఏసి చైర్మన్ ఆరికెపూడి గాంధీ సమావేశం

**షణ్ముఖ వెలుగు చందా నగర్ ప్రతినిధి జనవరి 12:** కొంగర కలాన్ లోని రంగారెడ్డి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం(కలెక్టరేట్ కాంప్లెక్స్) సమావేశ మందిరంలో జరిగిన ఇందిరమ్మ ఇండ్లు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రైతు భరోసా రేషన్ కార్డుల పంపిణీ పథకాల అమలు తదితర అంశాలపై ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధికారులతో జరిగిన సమీక్షా సమావేశంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ రంగారెడ్డి జిల్లా ఇంఛార్జి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి ఎమ్మెల్యేలు ప్రకాష్ గౌడ్ మల్ రెడ్డి రంగారెడ్డి రాంమోహన్ రెడ్డి కాలే యాదయ్య వీర్లపల్లి శంకర్ ఎమ్మెల్సీ దయానంద్ గుప్తా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ లతో పిఏసి చైర్మన్ ఆరికెపూడి గాంధీ పాల్గొన్నారు పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందివ్వడమే ప్రభుత్వ లక్ష్యం అని, ఎలాంటి తారతమ్యాలు లేకుండా లబ్ధిదారుల ఎంపిక జరగాలని ప్రతి పేదవాడికి సంక్షేమ పథకం అందేలా అధికారులు కృషి చేయాలని, ఈ నెల 16 వ తేదీ నుండి 20 వ తేదీ వరకు అధికారుల బృందాలు పర్యటించి అర్హులను గుర్తిస్తాయి అని అన్నారు. ఈ చక్కటి సదవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. పేదవారు కన్న కల ఇందిరమ్మ ఇల్లు అని,పేదవారికి భారం కాకుండా ప్రభుత్వం అన్ని రకాల





నిర్ణయాలు తీసుకుంటుందని పేదవారి కలను రాష్ట్ర ప్రభుత్వం నెరవేరుస్తుంది అని,ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో తొలి దశలో సొంత స్థలాలు ఉన్న వారికే ప్రాధాన్యమిస్తున్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఎవరైతే సొంత స్థలంలో ఉంటారో వారి ఇంటి ఫోటో తీసి యాప్ లో నమోదు చేస్తారు అని , ఈ చక్కటి అవకాశం ను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని, ఇందిరమ్మ ఇంటికి మొదటి విడతగా లక్ష రూపాయలు ఇస్తారు ,ఎవరు ఇళ్లు వారే నిర్మించుకునే విధంగా ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, ప్రజా పాలన లో ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారిని గుర్తిస్తున్నారు అని గాంధీ తెలియచేసారు. ప్రజాపాలన లో దరఖాస్తు చేయని వారు స్పెషల్ కౌంటర్ లో దరఖాస్తు చేసుకోవచ్చు అని, ఒకవేళ దరఖాస్తు చేసిన వారి కుటుంబ సభ్యులు మరణిస్తే వారి కుటుంబ సభ్యులు దరఖాస్తు చేసుకోవచ్చు అని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో తొలి దశలో సొంత స్థలాలున్న వారికే ప్రాధాన్యమిస్తున్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఇందిరమ్మ ఇళ్ల మొబైల్ యాప్ లో ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూడాలని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అధికారులు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని, ఏ దశలోనూ లబ్ధిదారుకు ఇబ్బంది కలగవద్దని ఇందిరమ్మ ఇళ్లకు అదనంగా గదులు నిర్మించుకునేందుకు లబ్ధిదారులు ఆసక్తి చూపితే అందుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది అని ఆరెకపూడి గాంధీ తెలియచేసారు. అర్హులైన నిజమైన లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందుతాయని ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంది అని , గ్రామ, మున్సిపల్ స్థాయిలో సభలు నిర్వహించి అర్హులైన లబ్ధిదారుల ఎంపిక జాబితాలను సిద్ధం చేస్తారు అని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.

## వేదాలే భారతీయతకు పట్టుగొమ్మలు

పౌరోహిత్యం చిరకాలం నిలిచి వుండే వృత్తి

ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రాంచందర్ నాయక్

తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘం సమాఖ్య కార్యవర్గ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే



**షణ్ముఖ వెలుగు డోర్నకల్ ప్రతినిధి జనవరి 12:** వేదాలే భారతీయతకు పట్టు కొమ్మలని ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రాంచందర్ నాయక్ అన్నారు, ఆదివారం రోజు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని పిఎస్సార్ గార్డెన్ లో జరిగిన తెలంగాణ బ్రాహ్మణ సంఘం కార్యవర్గ సమాఖ్య సమావేశానికి ముఖ్య అతిధి గా హాజరైన ఆయన మాట్లాడుతూ భారత దేశ మూలాలు ఆసాంతం వేదాల పైనే ఆధారపడి వున్నాయి, మన సంస్కృతి సంప్రదాయాలకు శాస్త్రాలు వెన్నుముక గా నిలిచాయి. పౌరోహిత్యం అనేది ఎంతో గౌరవ ప్రదమైన వృత్తి, శాస్త్రాల పై పట్టు ఉండి ఉచ్చారణ బాగున్న పురోహితుని కి సాఫ్ట్ వేర్ ఉద్యోగి కూడా సాటి రారు అన్నారు, ప్రస్తుతం బ్రాహ్మణ సమాజం ఎదుర్కుంటున్న సమస్యలను ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకుపోయి పరిష్కారానికి నా వంతు చేయూత అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర, జిల్లా బ్రాహ్మణ సంఘం పెద్దలు పాల్గొన్నారు.

## కమలా పూర్ మండల కేంద్రంలో
# ఘనంగా ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు



**షణ్ముఖ వెలుగు కమలా పూర్ మండల ప్రతినిధి జనవరి 12:** హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జి వొడితెల ప్రణవ్ ఆదేశానుసారం కమలా పూర్ బస్టాండ్ కూడలిలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు దూడ శ్రీకాంత్ ఆధ్వర్యంలో వయనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా కేక్ కట్ చేసి నిర్వహించారు . కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ప్రియాంక గాంధీ కాంగ్రెస్ పార్టీ ప్రతీ గెలుపు లో తన నాయకత్వ పటిమతో అనేక విజయాలను అందిస్తుందని అన్నారు. 2004 నుంచి పార్టీలో స్టార్ క్యాంపెయినర్ గా ప్రతీ రాష్ట్రంలో క్షేత్ర స్థాయిలో పర్యటించి కార్యకర్తల చైతన్యానికి స్ఫూర్తిని అందిస్తూ పార్టీలో నూతన ఒరవడిని సృష్టించిన ఘనత ప్రియాంక గాంధీ దని కొనియాడారు. ఉక్కు మహిళ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ రూపంలో ఉన్న ప్రియాంక గాంధీ, ఇందిరమ్మ సేవలను, ఇందిరమ్మ ఆలోచనలను విధానాలను ఇప్పటికీ మర్చిపోకుండా తను అదే విధంగా వ్యవహరిస్తున్నారని, ప్రతీ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి అండగా నిలుస్తుందని చెప్పారు. పార్లమెంటులో సైతం ప్రవేశించిన ప్రియాంక, అన్న చెల్లెలు జోడీ ప్రత్యర్థి పార్టీలకు తగిన గుణపాఠం చెప్పేందుకు ఇద్దరి నాయకత్వం బలంగా ఉందని, దేశానికి నెహ్రూ, గాంధీ, ఇందిరమ్మ, రాజీవ్ గాంధీ వారసులుగా వారి నాయకత్వంతో పార్టీకి తిరుగు లేదని నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండపు చరణ్ పటేల్ బాలసాని రమేష్, బొల్లం రాజిరెడ్డి, వాసాల శ్రీనివాస్, అసెంబ్లీ సెక్రటరీ ఆడెపు శ్రీకాంత్, యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చీరాల రోహిత్, కుక్కల కుమార్ ప్రధాన కార్యదర్శులు పుల్ల వెంకటేష్, గాలిబ్ నవీన్ కార్యదర్శి మొగిలి చర్ల శ్రీనివాస్, సెక్రెటరీ ఎండి ఆసిఫ్, మిల్కూరి అరవింద్, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండ తిరుపతి చిలువేరు రవి, పెరుమాళ్ళ పరశురాం, దాసి శంకర్, రమేష్, కృష్ణమూర్తి పుల్ల శోభన్, మొండేద్దుల నాగరాజు, సత్యపాల్, నాగరాజ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి





**షణ్ముఖ వెలుగు పెబ్బేరు ప్రతినిధి జనవరి 12:** పెబ్బేరు మండలం రంగాపురం గ్రామంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఆదివారం స్వామి వివేకానంద యూత్ ఆధ్వర్యంలో యువజన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు.ముగ్గుల పోటీల్లో పాల్గొన్న వారికి బాలేశ్వర్ రెడ్డి బహుమతులను ప్రదానం చేశారు.ఈ సందర్భంగా గ్రామ నాయకులు మాట్లాడుతూ పరిశుభ్రత, ఆరోగ్యం ,అలంకరణల మేళవింపే ముగ్గులు అని అన్నారు. ఈ పోటీల వలన మహిళల్లో ఉన్న సృజనాత్మక శక్తి వెలికి రావడానికి అవకాశం ఉంటుందన్నారు.స్వామి వివేకానంద భారతదేశ ఖ్యాతిని,సంస్కృతీ సంప్రదాయాలను ప్రపంచానికి చాటి చెప్పారని వక్తలు పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ పులేందర్ రెడ్డి,శంకర్ రెడ్డి,కేశవరెడ్డి,సాయిరెడ్డి,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కావలి చిన్నోడు,బాపనపల్లి రమేష్,కటికల ఎల్ల స్వామి,గొల్ల దారి రాముడు,గొల్ల వెంకటయ్య,జంగ భగవంతు, మహిళలు,విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు

## మృతురాలి కుటుంబానికి ఎమ్మెల్యే అభయ హస్తం



**షణ్ముఖ వెలుగు పెబ్బేరు ప్రతినిధి జనవరి 12:** పెబ్బేరు మండలం రంగాపురం గ్రామంలో బోయ పసుల కిష్టమ్మ అనారోగ్య రీత్యా శుక్రవారం చనిపోయారు. ఈ విషయాన్ని గ్రామ కాంగ్రెస్ నాయకులు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి దృష్టికి తీసుకు పోగా వారు మానవతా దృక్పథంతో స్పందించి మృతురాలు కుమారుడు బోయ మొగులన్నకు అభయ హస్తం ద్వారా 5 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు

ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ పులేందర్ రెడ్డి, సాయిరెడ్డి,శంకర్ రెడ్డి, కేశవరెడ్డి,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కావలి చిన్నోడు,నాజా జిల్లా అధ్యక్షుడు మందడి చిరంజీవి,ఎద్దుల శివరాజు.బాపనపల్లి రమేష్, కటికల ఎల్ల స్వామి,గొల్ల దాది రాముడు,ఎరుకలి నరేష్, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

## హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ
## ఆఫీసులో ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు



**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ రూరల్ ప్రతినిధి జనవరి 12:** ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, వయనాడ్ ఎంపి శ్రీమతి ప్రియాంక గాంధీ జన్మదినం సందర్భంగా హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో పట్టణ అధ్యక్షులు మేకల తిరుపతి ఆధ్వర్యంలో ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు లంకదాసరి లావణ్య సీనియర్ నాయకులు గూడూరి స్వామి రెడ్డి హనుమాన్ టెంపుల్ చైర్మెన్ కొలిపాక శంకర్ యేముల పుష్పలత సందమల్ల బాబు హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మిడిదొడ్డి రాజు యండి అఫ్సర్ ఉప్పు శ్రీనివాస్ మోరె తిరుపతి పటేల్ మేకల రాజు కుమార్ బిఆర్ గౌడ్ సిహెచ్.విజేందర్ కడారి తిరుమల గోస్కుల నాగమణి-మదుకర్ యండి తౌసీఫ్ యండి రియాజ్ లంకదాసరి ప్రవీణ్ మోతె కుమార స్వామి మొలుగు రాధ తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి గౌడ్ ఆధ్వర్యంలో
## స్వామి వివేకానందుడి జయంతి వేడుకలు



**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ రూరల్ ప్రతినిధి జనవరి 12:** హుజురాబాద్ లో బీసీ ఆజాద్ యూత్ ఫెడరేషన్ డివిజనల్ అధ్యక్షుడు పంజాల తిరుపతి గౌడ్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి ని పురస్కరించుకొని హుజురాబాద్ పట్టణంలోని వరంగల్ రోడ్డులో ఉన్న స్వామి వివేకానంద విగ్రహానికి పూలను మాలలు వేసి నివాళులర్పించారు. స్వామి వివేకానంద యువతకు ఇచ్చిన సందేశాల గురించి వివరించారు. స్వామి వివేకానంద అడుగుజాడల్లో యువత నడుచుకొని దేశ భవిష్యత్తుకు ఉపయోగపడాలని తిరుపతి గౌడ్ సూచించారు. ఈ కార్యక్రమంలో పంజాల తిరుపతి గౌడ్ బీసీ ఆజాద్ యూత్ ఫెడరేషన్ డివిజన్ అధ్యక్షుడు తో పాటు ఆర్ఎంపీ మండల అధ్యక్షుడు తోటి ఆర్ఎంపి మిత్రులు శ్రీనివాస్ రెడ్డి, మాధవరెడ్డి, శ్రీనివాస్, మహమ్మద్ గని, తిరుపతి, నాగరాజు బాలయ్య తిరుపతి, చందర్ రావు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు

## ఐలాపూర్ బీజేపీ శాఖ ఆధ్వర్యంలో వివేకానంద జయంతి ఉత్సవాలు



**షణ్ముఖ వెలుగు రూరల్ ప్రతినిధి జనవరి 12:** కోరుట్ల మండల ఐలాపూర్ గ్రామంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఐలాపూర్ బీజేపీ శాఖ తరపున ఘనంగా ఉత్సవాలు జరిగాయి . వివేకానందుని గొప్పతనం గూర్చి యువత తెలుసుకోవాలని యువతలో ఎంతో ఉత్సాహాన్ని నిలిపే ఆయన జీవిత చరిత్ర ఆదర్శం అని పొగిడారు

ఇట్టి కార్యక్రమంలో అంబల్ల సుదర్శన్ అల్లి కోరు గోపి కృష్ణ వెంకటరెడ్డి రాజు, రాజోజి గోపి,కటకం నాగరాజు, బొల్లపెల్లి రాహుల్, తాటికొండ శ్రీకాంత్,బక్కోలా లక్ష్మణ్,గడప మనోహర్,తోగిటి మురళి,సంతోష్,సత్యనారాయణ, నగేష్ తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులు యువకులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి - ఎస్సై హరిప్రసాద్ రెడ్డి



**షణ్ముఖ వెలుగు పెబ్బేరు ప్రతినిధి జనవరి 12:** కష్టపడ్డ వారికే విజయం దక్కుతుందని ఎస్సై హరిప్రసాద్ రెడ్డి అన్నారు. ఆదివారం స్వామి వివేకానంద జయంతి సందర్భంగా వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణంలో స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ స్వామి వివేకానంద ఆశయాలు వ్యక్తిత్వపు విలువలు దేశ ప్రగతికి చేసిన వారి సేవలను కొనియాడారు.విద్యార్థులు, యువత ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలన్నారు. చెడు అలవాట్లకు యువత దూరంగా ఉండలని సూచించారు. హిందూ జాగృతి సంఘం సభ్యులు మాట్లాడుతూ విద్యార్థులు స్నేహపూర్వక మైన వాతావరణంలో క్రీడలు కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కృష్ణ కుమార్ రెడ్డి,ఎండీ. అఫ్సర్, దుర్గాప్రసాద్, వేణు, తోకల మహేష్ పాత పల్లి చంద్రశేఖర్, శివ తిరుపతి, రామకృష్ణ,ఆనంద్, రాఘవేంద్ర, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## కంబాళాపురం తండా లో క్యాలెండర్ లు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు



**షణ్ముఖ వెలుగు శ్రీరంగాపురం ప్రతినిధి జనవరి 12:** శ్రీరంగాపురం మండల పరిధిలోని కంబాళాపురం తండాలో వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి ఆదేశాలతో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటికి క్యాలెండర్ పంపిణీ చేశారు

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా ఎమ్మెల్యే మేఘా రెడ్డి అభివృద్ధి పరుస్తూ వస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్టీ సెల్ నాయకులు బలరాం నాయక్,కంబాళాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లేష్ యాదవ్,నాయకులు వెంకటయ్య, గురువయ్య, రమేష్, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద యూత్ ఆధ్వర్యంలో ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు



**షణ్ముఖ వెలుగు శ్రీరంగాపురం మండల ప్రతినిధి జనవరి 12:** శ్రీరంగాపురం మండల పరిధిలోని శేరుపల్లి మరియు వివిధ గ్రామాల్లో స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. శేరుపల్లి గ్రామంలో శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి,వివేకానందుని యొక్క గొప్ప సేవల గురించి వివరించారు కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మేకల వెంకటయ్య,నాగరాజు, కాశన్న,అర్జున్ యాదవ్ ,ఈశ్వరయ్య,పెంటయ్య, రామన్ గౌడ్,మహానంది,అంజి మరియు వివేకానంద యూత్ సభ్యులు చంద్రశేఖర్,మహేష్, రాముడు,శ్రీశైలం,రవీందర్,వెంకటయ్య,శివ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ గా వడ్డే మాన్ నరేందర్



**షణ్ముఖ వెలుగు ఆలేరు జనవరి 12:** ఆలేరు పట్టణ బిజెపి ప్రధాన కార్యదర్శి వడ్డే మాన్ నరేందర్ ను బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ గా నియమిస్తున్నట్లు బిజెపి జిల్లా పార్టీ ప్రకటించింది. ఈ సందర్భంగా వడ్డే మాన్ నరేందర్ మాట్లాడుతూ పార్టీకి చేసిన సేవలను గుర్తించి నమ్మకంతో జిల్లా కౌన్సిల్ మెంబర్ గా బాధ్యతను అప్పగించి నందుకు జిల్లా పార్టీకి కృతజ్ఞతలు తెలిపారు. నియామకానికి సహకరించిన నాయకులకు ధన్యవాదాలు అందించారు. తూచా తప్పకుండా బాధ్యత పట్ల కర్తవ్యం నిర్వర్తించి పార్టీని బలోపేతం చేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీని విజయ తీరాలకు తీసుకువెళ్లేందుకు అలుపెరగని కృషి చేస్తానని పేర్కొన్నారు.

# సింగపూర్ గ్రామంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు









**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ టౌన్ ప్రతినిధి జనవరి 12**

హుజురాబాద్ మండలం సింగపూర్ గ్రామంలో భోగి పండుగ విశిష్టతను చాటిన రంగవల్లులు,విజేతలకు బహుమతుల ప్రదానం ముగ్గుల పోటీలు సంస్కృతికి, సాంప్రదాయాలకు హుజురాబాద్ మండలంలోని సింగాపూర్ గ్రామంలో ఆదివారం భోగి పండుగ సందర్భంగా యువ నాయకులు వోడితెల ప్రణవ్ బాబు ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించగా మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన మహిళలకు హుజురాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లావణ్య, సింగాపూర్ మాజీ సర్పంచ్ మంద మంజుల సమ్మిరెడ్డి సి ఎ గుడిపాటి లలిత, పద్మ మహిళా సంఘం అధ్యక్షులు అన్నపూర్ణ బహుమతులు అందజేశారు.ప్రణవ్ బాబు ఫోన్ లో అందుబాటులోకి వచ్చి ఆయన మాట్లాడుతూ, సంస్కృతీ సంప్రదాయాలను కాపాడుకోవాలని అన్నారు. మహిళలు ఉదయం పూట ఇళ్ళ ముందు ముగ్గులు వేయడం మంచి వ్యాయామన్నారు దీంతో పాటు మహిళల్లో సృజనాత్మకత పెరుగుతుందన్నారు. ముగ్గుల పోటీలు ఐక్యతకు, ఆప్యాయతకు నిదర్శనమన్నారు.మన తెలంగాణ ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి సంక్షేమానికి కృషి చేస్తోందన్నారు. సంక్రాంతి పండుగ ప్రకృతి పండుగ అని తెలిపారు. సాంస్కృతిక అంశాలు మానసిక వికాసానికి, శారీరక ఆరోగ్యానికి, ఏకాగ్రతకు ఎంతగానో దోహదపడుతాయి అని తెలియజేశారు. గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ జిల్లా కేంద్రం లో బీసీ రాజ్యాధికార సమితి జిల్లా కార్యాలయం ఏర్పాటు





**షణ్ముఖ వెలుగు మరిపెడ మండలం ప్రతినిధి జనవరి 12:** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో పాత కల్లు కాంపౌండ్ ఎదురుగా (సాయినాథ్ జ్యువెల్లరి ఎదురుగా) ఉన్న బిల్డింగ్ 2వ అంతస్తులో 12 వ తేదీ ఆదివారం ఉదయం 11 గంటలకు ప్రారంభించారు, ముఖ్య అతిథిగా బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర కార్యదర్శి ముంజాల రాజేందర్ గౌడ్ జిల్లా అధ్యక్షులు గండి వీరేందర్ గౌడ్ అధ్యక్షతన ప్రధాన కార్యదర్శి కొడుపుగంటి శ్రీధర్ రాష్ట్ర అధికార ప్రతినిధి కట్ల విష్ణు ఆధ్వర్యంలో జిల్లా కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో గౌడ సంఘాల జెఏసి కన్వీనర్ సమ్మెట వెంకన్న గౌడ్,గౌరవ సలహాదారులు, బిక్కి వెంకటేశ్వర్లు గౌడ్ ముత్యం వెంకన్న గౌడ్,తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు జెరిపోతుల వెంకన్న గౌడ్, కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ, చిన్న గూడూరు మండల అధ్యక్షులు గునిగంటి కమలాకర్ గౌడ్,ముదిరాజ్ సంఘం జిల్లా కార్యదర్శి రమణ బోయిన వీరన్న, యాదవ సంఘం జిల్లా కార్యదర్శి వాళ్ళలా శ్రీనివాస్ యాదవ్,పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు, వేముల వెంకన్న, మహిళ అధ్యక్షులు చెన్నూరి విజయలక్ష్మి,, రజక సంఘం టౌన్ బాధ్యులు నిమ్మని శ్రీనివాస్,జిల్లా వివిధ కుల సంఘ బాద్యులు ఈ కార్యక్రమం లో పాల్గొని మహాత్మా జ్యోతి బా పూలె, సావిత్రి బా,పూలె డా.బీఆర్ అంబేద్కర్,చిత్ర పటాలకు,

పూలమాలవేసి నివాళులు అర్పించారు. బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర కార్యదర్శి ముంజాల రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ బీసీ లకు చట్ట సభలల్లో రాజకీయ రిజర్వేషన్ రావాలని అదే విధంగా కేంద్ర ప్రభుత్వం బీసీలకు ప్రత్యేకంగా మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని,బీసీలకు రెండు వేల కోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టాలి, తెలంగాణ ప్రభుత్వం బీసీ లకు బీసీల జనాభా ప్రాతిపదిక ప్రకారం స్థానిక సంస్థలలో రిజర్వేషన్ ఇవ్వాలని, ఈ మధ్యలో వివిధ వార్తలల్లో కొన్ని తప్పుడు కథనాలు వస్తున్నాయని, బీసీలు 55% శాతం మాత్రమే అని అనే తప్పుడు కథనాలు చెబుతున్నారు,కానీ బీసీల కుల గణన ప్రకారం 65% శాతం ఉంటారని, వాటి ప్రకారమే స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ ప్రవేశపెట్టాలని ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు . బహుజన రాజ్యం బలపడిందని, రేపు రాబోయేది బీసీ రాజ్యమే అని అన్నారు, ఏ పార్టీ అయినా ఇప్పుడు బీసీ వాదమే ఎత్తుకుంటుందని, వాటి ప్రలోభాలకు లొంగకుండా బీసీలందరూ ఐక్యమై బిసి ల రాజ్యాధికారం సాధించేవరకు పోరాడాలి అన్నారు, జిల్లా అధ్యక్షులు గండి వీరేందర్ గౌడ్ మాట్లాడుతూ ఈ డబ్ల్యు ఎస్ రిజర్వేషన్లు రద్దు చేయాలని, జీవో 29 రద్దు చేయాలని, రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎలక్షన్లలో బీసీలందరూ బీసీలకే ఓట్లు వేయాలని, బిసి రాజ్యాధికార సమితి అందరికీ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ రాజ్యాధికార సమితి జిల్లా కార్యదర్శి రమణ బోయిన వీరన్న,మరిపెడ మండల అధ్యక్షులు సామకూరి కృష్ణ, నెల్లికుదురు మండల అధ్యక్షులు వారి పెల్లి ఉప్పలయ్య, టౌన్ బాధ్యులు గండి రాజేష్, కోడుపుగంటి వెంకన్న, వాళ్ళలా శ్రీనివాస్, వివిధ మండల బాధ్యులు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోలు.. పర్యావరణానికి ఎంతో మేలు

ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రాంచందర్ నాయక్

ఎమ్మెల్యే చేతుల మీదుగా మరిపెడ మండల కేంద్రంలో ఎడి ఎంఎస్ విద్యుత్తు చార్జింగ్ ద్విచక్ర వాహనాల షోరూం ప్రారంభం





**షణ్ముఖ వెలుగు డోర్నకల్ ప్రతినిధి జనవరి 12:** విద్యుత్ వాహనాల కొనుగోలు ద్వారా ఎంతో మేలు జరుగుతుందని డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్ర నాయక్ అన్నారు .ఆదివారం డోర్నకల్ నియోజకవర్గం లోని మరిపెడ మండల కేంద్రంలో స్టార్ ఏజెన్సీ యజమాని షేక్ రహీముద్దీన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎడిఎంఎస్ విద్యుత్ ఛార్జింగ్ ద్విచక్ర వాహనాల షోరూంను ఆయన ప్రారంభించారు. అనంతరం పట్టణ వాసులు కర్లపాటి మందుకు మొదటి బైక్ అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రోజు రోజుకు పెరుగుతున్న పెట్రోల్, డీజిల్ ధరలు వాహన వినియోగదారులను భయపెడుతున్నాయి, కావున విద్యుత్ ఛార్జింగ్ తో నడిచే వాహనాలు కొనుగోలు చేయడం వలన పర్యావరణ హితం తో పాటు ఆర్థిక లాభం కూడా చేకూరుతుందని అన్నారు,విద్యుత్ వాహనాలు కొనుగోలు చేసిన వారికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రిజిస్ట్రేషన్ ఫీజు లో పూర్తి మినహాయింపు ప్రకటించిందని ప్రజలు ఇట్టి అవకాశాన్ని వినియోగించుకొని విద్యుత్ ఛార్జింగ్ వాహనాలు కొనుగోలు చేసి పర్యావరణ హితానికి పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో డోర్నకల్ కాంగ్రెస్ పార్టీ యూత్ ఐకాన్ నూకల అభినవ్ రెడ్డి, మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ నాయకులు వంటి కొమ్ము యుగంధర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి, మాజీ సర్పంచ్ పానుగోత్ రాంలాల్,మాజీ ఎంపీటీసీ గంధశిరి అంబరీష, మాజీ ఉప సర్పంచ్ గంట్ల రంగారెడ్డి, మాజీ ఎంపీటీసి బోడ రూప్లనాయక్,మాజీ సర్పంచ్ బానోత్ కృష్ణ నాయక్, జిల్లా కాంగ్రెస్ నాయకులు గుగులోత్ రవి నాయక్, మహమ్మద్ అప్సర్, పట్టణ మైనార్టీ కాంగ్రెస్ నాయకులు ఎండి అజీజ్, షేక్ అఫ్జల్, తొమ్మిదవ వార్డ్ మైనార్టీ నాయకులు షేక్ యాకుబ్ జానీ,మైమూద్ పాషా, కారంపుడి ఉపేందర్, దేవరశెట్టి లక్ష్మీనారాయణ,అలవాల ఉపేందర్,మండల యూత్ నాయకులు జాటోత్ సురేష్ నాయక్, బంక ప్రమోద్,సర్వర్ పాషా, సాజీద్ ఎండీ, బయ్య లింగయ్య, ఏ డి ఎం ఎస్ కంపెనీ ఉద్యోగులు, పట్టణ మైనార్టీ ప్రముఖులు నూర్ జాన్ బాషా మండల అధ్యక్షులు షేక్ ఆదాం, ఫోటోగ్రఫీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎండీ హుస్సేన్, షేక్ మధు, రహీముద్దిన్ గూడూరు నాగేశ్వర్ రావు, బయ్య ఉపేందర్, 12 వ వార్డు కౌన్సిలర్ బయ్య బిక్షం, పోతుల గోవర్ధన్, ఎస్ వి ఎం స్కూల్ కరస్పాండెంట్ షేక్ మీరా హుస్సేన్, షేక్ సోందు, చౌడోజు వీరభద్ర చారీ,శ్లేష్మా చారీ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 18 న కొత్తగూడెంలో ఇఫ్టూ సంఘాల విలీన సభ



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి జనవరి 12:** ఈనెల 18 న కొత్తగూడెం క్లబ్ లో జరిగే భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ ఎఫ్ టి యు)ల తెలంగాణ రాష్ట్ర విలీన సభను జయప్రదం చేయాలని ఇఫ్టూ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ జనార్ధన్ కోరారు. విలీన సభకు సంబంధించిన పోస్టర్ ను ఆదివారం ఆలేరు లోని న్యూ డెమోక్రసీ కార్యాలయ ఆవరణలో ఆవిష్కరించారు. అనంతరం ఇఫ్టూ రెండు జిల్లా కమిటీల సంయుక్త సమావేశాన్ని నిర్వహించి నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఇఫ్టూ నూతన జిల్లా అధ్యక్షుడిగా పద్మ సుదర్శన్ ప్రధాన కార్యదర్శిగా గడ్డం నాగరాజు జిల్లా ఉపాధ్యక్షులుగా కల్లెపు చంద్రయ్య రేగు శ్రీశైలం జిల్లా సహాయ కార్యదర్శులు గా ఊరడి రామచంద్రు పంజాల మురళి జిల్లా కోశాధికారిగా కొంగర సాయిరాం కమిటీ సభ్యులు యెలగందుల సిద్దులు ఇక్కిరి బీరయ్య పుర్మ చంద్రయ్య మరో పది మందిని ఎన్నుకొన్నారు.

## భారతీయ యువతర వీరుడు స్వామి

# వివేకానంద- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణా రెడ్డి

షణ్ముఖ వెలుగు హుజురాబాద్ రూరల్ ప్రతినిధి జనవరి 12: భారతీయ యువతర వీరుడు ఆధునిక భారత జాతీయ వాదానికి పితామహుడు , భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచమంతా చాటి చెప్పిన మహనీయుడు స్వామి వివేకానంద అని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కొనియాడారు. బిజెపి జమ్మికుంట శాఖ ఆధ్వర్యంలో ఆదివారం రోజున వివేకానంద స్వామి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ముందుగా స్వామి వివేకానంద చిత్ర పటానికి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 12 న స్వామి వివేకానంద పుట్టినరోజు సందర్భంగా భారతీయులు ప్రతి ఏడాది జాతీయ యువజన దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. స్వామి వివేకానంద రామకృష్ణ పరమ హంస ప్రియ శిష్యుడు అన్నారు. ముఖ్యంగా 1893లో చికాగోలో జరిగిన సర్వమత సమ్మేళన సభలో స్వామి వివేకానంద చేసిన అనితరసాధ్యమైన ప్రసంగం గుర్తుకు తెచ్చుకుంటే ఎన్నో ఆశ్చర్యకరమైన విషయాలు వెలుగు చూస్తాయి అని అన్నారు. స్వామి వివేకానంద ప్రసంగం పాశ్చాత్య ప్రపంచానికి హిందూ తత్వ శాస్త్రాన్ని పరిచయం చేసిందన్నారు. తన పుస్తకాల్లో ప్రాపంచిక సుఖాలు,అనుబంధాల నుండి మోక్షాన్ని పొందటానికి నాలుగు



మార్గాలను వివరించారని అవే రాజయోగం కర్మయోగం జ్ఞాన యోగం భక్తి యోగమన్నారు. వివేకానందుని జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని నేటి యువతరం ముందు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గంగారెడ్డి కృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, జమ్మికుంట పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు, మాజీ అధ్యక్షులు జీడి మల్లేష్, మాజీ చైర్మన్ శీలం శ్రీనివాస్, హుజురాబాద్ పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు జిల్లా కౌన్సిల్ మెంబర్ దొంతుల రాజ్ కుమార్, పల్లపు రవి,కంకణాల రామారెడ్డి, రాజేష్ ఠాకూర్, కైలాష్ కోటి గణేష్,ఇటుకల స్వరూప, మోతే స్వామి, గండికోట సమ్మన్న,గిరవేణి విజేందర్, మోడ%శీ% రాజు, రాకేష్ ఠాగూర్, బల్సుకురి రాజేష్, కొమ్ము అశోక్, కొండ్లె నగేష్, గర్రెపల్లి నిరూప రాణి, బూరుగుపల్లి రాము, రాచపల్లి ప్రశాంత్, పొనగంటి రవి, ఉడుగుల మహేందర్, శనిగరపు రవి, శ్రీవర్తి ప్రవీణ్, దేవులపల్లి నవీన్, పసునూటి శివ, గట్టు రాకేష్, శ్రీవర్తి అఖిల్, యంసాని సమ్మయ్య,కొండపర్తి ప్రవీణ్, అప్పల రవీందర్, గుర్రపు పరుశురామ్ జోర్కా శ్రీనివాస్,పుల్లూరి ప్రశాంత్ ,వెల్ది ఉదయ్,మోతే అర్జున్, పెంటూ,అరవింద్, మురికి మహేష్, ఆకుల పోశయ్య, సిరియాల విజయ్ కుమార్,బొజ్జ శరత్, మీరు పూరి రాజు తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద 162 వ జయంతి

# నిర్వహించిన కోరుట్ల హిందూ వాహిని కమిటీ

**షణ్ముఖ వెలుగు కోరుట్ల టౌన్ ప్రతినిధి జనవరి 12:** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో స్వామి వివేకానంద 162 వ జయంతి పురస్కరించుకొని కోరుట్ల హిందూ వాహిని పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఆయనకు పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం కోరుట్ల హిందూ వాహిని పట్టణ అధ్యక్షులు బాలె మహేష్ కుమార్ మాట్లాడుతూ స్వామి వివేకానంద యోగ తత్వ శాస్త్ర ములలో సమాజం పై అత్యంత ప్రభావం కలిగించిన ఒక ప్రముఖ వ్యక్తి హిందూ తత్వ చరిత్రను భారతదేశంలోనే కాకుండా ప్రపంచ నలుమూలలా చాటిన గొప్ప నాయకుడు హిందూ మతం గురించి పాశ్చాత్య దేశాలలోకి అడుగు పెట్టిన మొదటి హిందూ సన్యాసి అక్కడ తను ఎన్నో ఉపన్యాసాలు చేశాడని,అతని వాగ్ధాటికి ముగ్ధులైన పాశ్చాత్య దేశాల ప్రజానీకం ఆయనకు బ్రహ్మరథం పట్టారని, భారత దేశాన్ని ప్రేమించి, భారతదేశం మళ్ళీ తన ప్రాచీన ఔన్నత్యాన్ని పొందాలని ఆశించిన వారిలో ముఖ్యులని భారతదేశంలో స్వామి వివేకానంద 1893లో రామకృష్ణ మఠాన్ని స్థాపించి దీని ద్వారా భారత యువతకు దిశా నిర్దేశం చేశాడని,భారత యువతను మేల్కొల్పిన మొట్టమొదటి





సమూహ శక్తి స్వామి వివేకానంద అని ఇప్పుడున్న భారతదేశపు యువత మత్తుకు బానిసలు కాకుండా ఇకనైనా మేల్కొని కన్న తల్లిదండ్రుల గురించి పుట్టిన ఈ నెల గురించి ఆశయాలు ఏర్పరచుకొని ఆ సాధనలో ఆ మహనీయున్ని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని అన్నారు స్వామి వివేకానంద ముప్పై తొమ్మిది ఏళ్ళ వయసు లోనే మరణించాడని, ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా 1984 లో భారత ప్రభుత్వం ఆయన జన్మదినాన్ని “జాతీయ యువజన దినోత్సవం”గా ప్రకటించిందని ఆయన అన్నారు

ఇట్టి కార్యక్రమంలో హిందూ వాహిని కోరుట్ల అధ్యక్షుడు బాలె మహేష్ కుమార్,హిందు వాహిని రాష్ట్ర ప్రముఖ్ గట్ల ప్రకాష్, హిందు వాహిని జిల్లా అధ్యక్షుడు కొండబత్తిని అమర్ నాథ్, యువ వాహిని ప్రముఖ్ కునరపు గణేష్, బేటి బచావో ప్రముఖ్ బొమ్మన ప్రదీప్, దేవాలయ పరిరక్షణ ప్రముఖ్ సంకు మనోహర్, యమసాని ప్రసాద్, మరియు సనాతన ధర్మ పరిరక్షణ సమితి హిందూ ఐక్యవేదిక కన్వీనర్ వోడ్నాల డరామారావు, సురేష్,సంపత్, జగదీష్ జన సైనికులు సాయి కృష్ణ,అనిల్,సురేష్, రంజిత్, శశి అధిక సంఖ్యలో హిందూ సంఘాల నాయకులు కార్యకర్తలు సనాతన ధర్మ పరిరక్షణ హిందూ ఐక్య వేదిక సభ్యులు హిందూ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## డాక్టర్ కావూరి శ్రీనివాస శర్మ గారికి మరో అరుదైన గౌరవం



**షణ్ముఖ వెలుగు కాప్రా సర్కిల్ ప్రతినిధి జనవరి 12:** శ్రీ శ్రీ కళ వేదిక వరల్డ్ రైటర్స్ ఫోరం వరల్డ్ పోయెట్రీ అకాడమీ తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమీ (మీ ప్రతిభ మా పట్టాభిషేకం) ఆధ్వర్యంలో జరిగే తెలుగు కీర్తి జాతీయ ప్రతిభ పురస్కారానికి డాక్టర్ కావూరి శ్రీనివాస శర్మ ప్రముఖ కవి పరిశోధకులు నిరంతరం తెలుగు భాష, తెలుగు సంస్కృతి, తెలుగు వైభవం, తెలుగు సాహిత్యం తెలుగు కలలు పరిరక్షణ కోసం పరితపిస్తున్న శర్మ గారిని ఎంపిక చేయడం ఎంతో సంతోషంగా ఉందని వారు తెలియజేశారు సాహిత్య రంగంలో వీరు చేస్తున్న సేవలను గుర్తించి జనవరి 21 2025 మంగళవారం శ్రీ కౌలు పూర్ణానంద విలాస్ కళా వేదిక విజయవాడ నందు జరిగే కార్యక్రమానికి శ్రీనివాస శర్మ ను ప్రేమపూర్వకంగా శ్రీ శ్రీ కళా వేదిక వారు శర్మ గారిని ఆహ్వానించారు . అనంతరం శ్రీనివాస్ శర్మ మాట్లాడుతూ నేను సాహిత్య రంగంలో చేస్తున్న కృషిని చూసి శ్రీ శ్రీ కళా వేదిక వారు చేస్తున్న ప్రోత్సాహం తనకు ఎంతో తృప్తిని ఇచ్చిందని భవిష్యత్తులో ఇంకా ఉన్నత స్థానానికి చేరుకోవడానికి ఇలాంటి పట్టాభిషేకాలు ఎంతగానో ఉత్సాహాన్ని ఇస్తాయని వారు తెలియజేశారు

## ఘనంగా స్వామి వివేకానంద

# 163వ జయంతి ఉత్సవాలు



**విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్**



**షణ్ముఖ వెలుగు కాప్రా ప్రతినిధి జనవరి 12:** ఉప్పల్ నియోజకవర్గంలో స్వామి వివేకానంద 163వ జయంతి ఉత్సవాల సందర్భంగా మీర్ పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ లో హెచ్ బి కాలనీ ఫేస్ -1 ప్రధాన కూడలిలో గల స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్లు గుండారపు శ్రీనివాస్ రెడ్డి, గొల్లూరి అంజయ్య లు అనంతరం వారు మాట్లాడుతూ లేవండి, మేలుకోండి, గమ్యం చేరే వరకూ విశ్రమించకండి అని యువతకు స్ఫూర్తినిచ్చిన ఆధునిక భారతీయ మునీశ్వరుడు, మరుగున పడిన భారతీయ సంస్కృతి మరియు ధర్మాల యొక్క తేజస్సును ప్రపంచానికి ఘనంగా చాటి చెప్పిన గొప్ప మహనీయులు అని శ్రీ స్వామి వివేకానంద గారి జయంతి సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నర్సింహ రావు, ఎనుముల మహేష్, రాం ప్రదీప్, పి.బ్రహ్మచారి, పసునూరి బ్రహ్మచారి, ఉల్లెం బాలరాజు, గడియారం రామకృష్ణ, కృష్ణమూర్తి, అశోక్, నవీన్ గౌడ్, కుమార్, లింగం, చారి, బాలయ్య గౌడ్, భరాస బిజెపి నాయకులు కార్యకర్తలు,మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ ఆధ్వర్యంలో ఘనంగా వివేకానంద జయంతి



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి జనవరి 12:** అఖిల భారత విద్యార్థి పరిషత్ ఆలేరు శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకొని ఆదివారం స్థానిక వివేకానంద చౌక్ సమీపంలో గల స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎబివిపి ఆలేరు నగర కార్యదర్శి కట్కమోజు దీపక్ చారి మాట్లాడుతూ దేశ సంస్కృతిని కాపాడవలసిన బాధ్యత విద్యార్థులపై యువతపై ఎంతగానో ఉందని యువతకు ఆదర్శంగా నిలిచిన స్వామి వివేకానంద స్ఫూర్తిగా తీసుకోవాలని చెప్పారు. ఫార్మా విజన్ యాదాద్రి జిల్లా కన్వీనర్ బల్ల హరీష్ మాట్లాడుతూ వివేకానంద యువతను సరైన మార్గంలో నడిపించేందుకు ఎన్నో విజయ రహస్యాలను అందరితోను పంచుకున్నారని ఆయన ఆలోచనలను ఆశలను అనుసరించిన వారి వ్యక్తిత్వం కచ్చితంగా మారుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు గొల్లపల్లి సన్ని కటకం సంజయ్ భరత్ సంగీత్ వరుణ్ ఎన్ సిపి విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా వివేకానందుడి జన్మదిన వేడుకలు



ఎల్లారెడ్డి పేట మండలంలోని రాచర్ల గొల్లపల్లి లో వివేకానంద యూత్ ఆధ్వర్యంలో వివేకానందుని 163 వ జన్మదిన వేడుకలను గ్రామ ప్రజలు, యూత్ సభ్యులు ఘనంగా నిర్వహించారు. వివేకానందుని విగ్రహానికి పూలమాలవేసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. గ్రామంలో వివేకానంద యూత్ ను దాదాపు 29 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసి సామాజిక, సంఘం కార్యక్రమాలను నిర్వ హిస్తున్నట్లు యూత్ సభ్యులు తెలిపారు.

వివేకానంద యూత్ చేసిన ప్రజాహిత కార్యక్రమాలకు గాను అప్పటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2000 సంవత్సరంలో వివేకానంద జయంతి సందర్భంగా కరీంనగర్ జిల్లా నెహ్రూ యువ కేంద్రం ద్వారా ఉత్తమ యూత్ అవార్డుకు ఎన్నికైందని తెలిపారు. యూత్ అవార్డును అప్పటి కరీంనగర్ ఎమ్మెల్యే కటారి దేవేందర్ రావు , జిల్లా జాయింట్ కలెక్టర్ సవ్యసాచి ఘోష్ ల చేతుల మీదుగా అవార్డును రాచర్ల గొల్ల పల్లి కి చెందిన వివేకానంద యూత్ సభ్యులు అందుకున్నారు. నాటి నుండి నేటి వరకు వివేకానంద యూత్ ఆధ్వర్యంలో గ్రామంలో సేవా కార్యక్రమాలను అధ్యక్షులు చేపూరి నాగరాజు, పిట్ల శ్రీశైలం, బుగ్గ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఆర్థిక సామాజిక సేవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్టు యూత్ అధ్యక్షులు చేపూర్ నాగరాజు తెలియజేశారు.

## ఘనంగా పిజెఆర్ జయంతి వేడుకలు



**షణ్ముఖ వెలుగు శేరిలింగంపల్లి ప్రతినిధి జనవరి 12:** శేరిలింగంపల్లి డివిజన్ లోగల పాపిరెడ్డి నగర్ లో పి జనార్ధన్ రెడ్డి జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..పిజెఆర్ కార్మిక నాయకుడు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఖైరతాబాద్ నియోజకవర్గం నుండి ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి అనునిత్యం ప్రజల కోసం పరితపించే నాయకుడు పిజెఆర్ అని దానికి తోడు తన రాజకీయ జీవితం ఎందరికో ఆదర్శంగా నిలిచిందని నిరుపేదలకు కూడు, గూడు ఎంత అవసరమో గుర్తించి పాపిరెడ్డి నగర్ లో కూడు, గూడు కల్పించిన మహనీయుడని కొనియాడుతూ శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ వారి సేవలను గుర్తు చేసుకున్నారు. అనంతరం పాపిరెడ్డి నగర్ లో విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులకు శాలువాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాపిరెడ్డి నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు బద్దం కొండల్ రెడ్డి, వార్డ్ మెంబర్ శ్రీ కళ, కే రమేష్, గోపాల్ యాదవ్, బస్వరాజు, ఎస్ పి రెడ్డి, ఎం కొండల్ రెడ్డి, కుమార్, కుటుంబ రావు, సైదులు కాశీనాథ్, దానయ్య, అనిల్ ఎస్ఎఫ్ఎ నాగేశప్ప, లక్ష్మి స్థానిక వాసులు తదితరులు పాల్గొన్నారు.

## రేపాక (డి) గ్రామంలో ఘనంగా స్వామి వివేకానంద జయంతి



**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి జనవరి 12:** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డ గూడూరు మండలం రేపాక (డి) గ్రామంలో కృషి యూత్ కల్చర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పలువురు యువకులు మాట్లాడుతూ.. భారతదేశ గౌరవాన్ని ప్రపంచానికి తెలియజేసిన మహనీయుడు స్వామి వివేకానంద అని కొనియాడారు. స్వామి వివేకానంద బోధనలు నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తాయని ప్రతి ఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కృషి యూత్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు భూపతి నర్సయ్య, యువ స్థాపక సభ్యులు ముక్కాముల లింగ మల్లు, కృషి యూత్ క్లబ్ అధ్యక్షులు ప్రవీణ్,సభ్యులు గణేష్,వీరన్న, ప్రశాంత్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## నాచారం రెడ్డి సంఘం అభివృద్ధికి కృషి చేస్తా

**– ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**




**షణ్ముఖ వెలుగు కాప్రా ప్రతినిధి జనవరి 12:** రెడ్డి సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాజీ ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి అన్నారు. నాచారం రెడ్డి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాజీ ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి పాల్గొని నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు .అనంతరం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాజీ ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి కు ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసి శాలువాలతో సన్మానించిన నాచారం డివిజన్ నాయకులు కార్యకర్తలు ప్రజలుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెడ్డి సంఘం అభివృద్ధికి తన వంతుగా సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తామని వారు తెలియజేశారు. తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి రమణ రెడ్డి, భూపాల్ రెడ్డి, రెడ్డి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.


## గోవిందారం లో ఈ జీ ఎస్ నిధులు తో సీసీ రోడ్డు పనులు ప్రారంభం..





**షణ్ముఖ వెలుగు మేడిపల్లి మండలం ప్రతినిధి జనవరి 12:** భీమారం మండలం లోని గోవిందారం గ్రామంలో ఈజీఎస్ నుండి 20 లక్షల నిధులతో వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి సహకారంతో నిధులను విడుదల చేశారు. వారికి గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలిపారు. ఈ నిధులతో గ్రామంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు తోకల నర్సయ్య సీనియర్ కాంగ్రెస్ నాయకులు పుల్లూరి దేవయ్య గ్రామ శాఖ అధ్యక్షులు నల్లపు శేఖర్, బింగి స్వామి ప్యాట వెంకటేష్ నరహరి, లింగాల తిరుపతి, కోరెపు భూమయ్య, కుంట వెంకటేష్, జంగలి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## 2002-2003 బ్యాచ్ పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం






**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట ప్రతినిధి జనవరి 12:** ఇరువై రెండు సంవత్సరాల తరువాత ఒక్కచోట కలుసుకున్న పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాలలో 22 ఏళ్ల తర్వాత 2002 -2003 విద్యా సంవత్సరం లో పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు అదే పాఠశాల లో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకొని ఒక్క చోటకు చేరారు. ఎల్లారెడ్డి పేట మండలంలోని గొల్లపల్లి జడ్పీ హెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో 2002 -2003 లో పదవతరగతి చదివి వెల్లి పోయిన విద్యార్థులు గేట్ టుగెదర్ పేరిట కార్యక్రమం ఏర్పాటు చేసుకొని తాము చదివిన పాఠశాలలో కలుసుకున్నారు. వారందరూ ఒక్కచోట కలుసుకోవడం తో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం అపూర్వంగా మారింది. ఈ సందర్భంగా వారు పాఠశాలలో చదివిన చదువులను,ఆట పాటలను, చేసిన అల్లరిని తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా తమకు చదువు నేర్పిన గురువులు శ్రీనివాస్,అల్లావుద్దీన్,వెంకటరమణ, అంజయ్య, చంద్రయ్య, రాంరెడ్డి లతో పాటు అటెండర్ ధరయ్య లను పాఠశాలకు ఆహ్వానించి సన్మానించారు. సందర్భంగా అదే పాఠశాలలో తోటి విద్యార్థులతో చదివి ప్రస్తుతం ఒమాన్ దేశంలో ఉంటున్న వంజరి రాజు మిత్రులు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనం లో పాల్గొనే అవకాశం లేక పోవడంతో గురువులకు వందనాలు, సహచర విద్యార్థులకు శుభాభినందనలు తెలిపారు.

## పెద్ది కుమార్ ఆధ్వర్యంలో ఇల్లందకుంట మండల కేంద్రంలో ప్రియాంక గాంధీ జన్మ దిన వేడుకలు

**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ రూరల్ ప్రతినిధి జనవరి 12:** ఇల్లందకుంట మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు పెద్ది కుమార్ గారి ఆధ్వర్యంలో ఎఐసిసి అగ్ర నాయకురాలు వయనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, టపాకాయలు కాల్చారు వ్యక్తం నాయకులు మాట్లాడుతూ ప్రియాంక గాంధీ కాంగ్రెస్ పార్టీ ప్రతీ గెలుపు లో తన నాయకత్వ పటిమతో అనేక విజయాలను అందిస్తుందని అన్నారు. 2004 నుంచి పార్టీలో స్టార్ క్యాంపెయినర్ గా ప్రతీ రాష్ట్రంలో క్షేత్ర స్థాయిలో పర్యటించి కార్యకర్తల చైతన్యానికి స్ఫూర్తిని అందిస్తూ పార్టీలో నూతన ఒరవడిని సృష్టించిన ఘనత ప్రియాంక గాంధీ దని కొనియాడారు. ఉక్కు మహిళ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ రూపంలో ఉన్న ప్రియాంక గాంధీ ఇందిరమ్మ సేవలను, ఇందిరమ్మ ఆలోచనలను ద కీలకంగా వ్యవహరిస్తున్నారని, ప్రతీ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందని చెప్పారు. పార్లమెంటులో సైతం ప్రవేశించిన ప్రియాంక అన్న చెల్లెల జోడీ ప్రత్యర్థి పార్టీలకు తగిన గుణపాఠం చెప్పేందుకు ఇద్దరి నాయకత్వం బలంగా ఉందని, దేశానికి నెహ్రూ, గాంధీ, ఇందిరమ్మ, రాజీవ్ గాంధీ వారసులుగా వారి నాయకత్వంతో పార్టీకి తిరుగు లేదని నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పెద్ది కుమార్, యువజన కాంగ్రెస్ నాయకులు అన్నం ప్రవీణ్, జిల్లెల్ల తిరుపతి రెడ్డి, ఎక్కటి సంజీవరెడ్డి, కల్లెం సత్యనారాయణ రెడ్డి, గూడెపు ఓదెలు, గంగారపు మహేష్, గోడిశాల పరమేష్, గోలి కిరణ్, మారపల్లి వేణు, మూడెత్తుల మల్లేష్, పెద్ది శివ, గుండారపు సాయి, భోగం సాయి, రావుల రాజబాబు, గురుకుల స్వామి, సింగిరెడ్డి గోపాల్ రెడ్డి, రమేష్, మానస, ఎండి లాల్ మహమ్మద్, యూత్ కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ మహిళా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## తొంబర్రావుపేట లో పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులపై కేసు నమోదు



**షణ్ముఖ వెలుగు మేడిపల్లి మండలం ప్రతినిధి జనవరి 12:** మేడిపల్లి మండలం తొంబర్రావుపేట గ్రామ శివారులో ఆదివారం సాయంత్రం ఐదు గంటల సమయంలో మేడిపల్లి నారాయణ కు చెందిన మామిడి తోటలో పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులు మామిడి లింగారెడ్డి, రొట్టె గంగాధర్ దువాక లక్ష్మణ్, గడ్డం గంగారెడ్డి, తాటి పల్లి రమేష్, మరి పల్లి ఆశయ్య అనే ఆరుగురిని మేడిపల్లి ఎస్సై జి శ్యామ్ రాజు సిబ్బందితో కలిసి పట్టుకొని వారి వద్ద నుండి రు 46,590 రూపాయలను, 5 మోటార్ సైకిల్ , 5 మొబైల్ ఫోన్లు స్వాధీన పరుచుకుని కేసు నమోదు చేశారు మండలంలో ఎవరైనా వ్యక్తులు పేకాట ఆడినట్లైతే మరియు చట్ట వ్యతిరేఖ పనులు చేసినట్లయితే చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని మేడిపల్లి ఎస్సై శ్యామ్ రాజ్ తెలిపారు

## మెట్ పల్లి లో ఘనంగా గోదా దేవి కళ్యాణం





**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి క్రైమ్ ప్రతినిధి జనవరి 12:** మెట్ పల్లి వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం శ్రీ రంగనాథుల గోదాదేవి కళ్యాణము ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు దంపతులు పాల్గొని కళ్యాణానికి పట్టు వస్త్రాలు సమర్పించారు . ఆలయ నిర్వాహకులు మహాజన్ నర్సింలు దంపతులు మరియు భక్తులు కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక పాల్గొని స్వామివారి కళ్యాణాన్ని కనువిందు చేశారు. కళ్యాణం అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు

## ప్రతి పక్షాల గొంతు నొక్కుతున్న పోలీసుల రాజ్యం

**షణ్ముఖ వెలుగు అనంత గిరి మండలం ప్రతినిధి జనవరి 12** నిరసన తెలిపే హక్కులను కాల రాస్తూ పోలీసులు ముందుస్తు అరెస్టు లు చేస్తున్నారని బిఆర్ఎస్ మండల పార్టి అధ్యక్షులు నల్లా భుపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం పోలీసుల చేసిన ముందస్తు అరెస్టు లో భాగంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన గ్యారెంటీ లను అమలు చేయమంటే ప్రతిపక్ష నాయకులపై అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేస్తున్నారని మండిపడ్డారు. రైతులను అరి గోస పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా ఎప్పుడు వస్తుందని ప్రశ్నించినందుకు శనివారం భువనగిరి లోనే బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం పై దాడి చేయించిన కాంగ్రెస్ నాయకులను తమ పార్టీ విడిచిపెట్టదని హెచ్చరించారు. ఆ దాడిని ఖండిస్తూ నిరసనలు తెలియజేస్తున్న నేపథ్యంలో పోలీసులు అనంతగిరి మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులను ముందస్తుగా అరెస్టులు చేయడం అమానుషమన్నారు. కచ్చితంగా రాబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెప్తారని స్థానిక ఎన్నికల్లో పూర్తి స్థాయిలో టిఆర్ఎస్ పార్టీ అధికారాన్ని చేజిక్కించుకుంటుందని జోస్యం చెప్పారు. కాంగ్రెస్ పాలనలో ఏ ఒక్క హామీ నెరవేరలేదని అలాంటి సందర్భాలను రాష్ట్ర ప్రజలు మర్చిపోరని రాష్ట్రంలో అసమర్థ కాంగ్రెస్ పాలన నడుస్తుందని పేర్కొన్నారు. టిఆర్ఎస్ పార్టీకి ప్రజలు అధికారం ఇవ్వకపోయినా ప్రజల పక్షాన పోరాడుతూ వారి సమస్యలను నిత్యం బహిర్గతం చేస్తూ పరిష్కరించే దిశగా పార్టీ పూనుకుందని అలాంటి చర్యలకు కాంగ్రెస్ అడ్డుకట్ట వేస్తూ ముందస్తు అరెస్టు చేపట్టడం విడ్డూరంగా ఉందన్నారు. టిఆర్ఎస్ నాయకులు ప్రశ్నించే తత్వాన్ని కాంగ్రెస్ జీర్ణించుకోలేక ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతుందని తెలిపారు. దీనిలో భాగంగా అనంతగిరి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నల్ల భూపాల్ రెడ్డి , ఉపాధ్యక్షులు ఎండి అఫ్జల్ , పార్టీ సీనియర్ నాయకులు పి. వీరయ్య , బెల్లంకొండ ఏడుకొండలు , పల్లెపు శ్రీను , మారేపల్లి చార్లెస్ , హుస్సేన్, నేలకుర్తి మహేష్ , ఎబి శివ తదితరులను అరెస్ట్ చేశారు.




## స్వామి వివేకానంద బోధనలు ప్రపంచ యువతకు ఆదర్శం

**లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అధ్యక్షుడు నవీన్ కుమార్.**

**ముఖ్య అతిథి గా పి డి జి లయన్ రాజేందర్ రెడ్డి**






**షణ్ముఖ వెలుగు తొర్రూరు ప్రతినిధి జనవరి 12:** లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు ఆధ్వర్యంలో లయన్ నవీన్ కుమార్ అధ్యక్షతన వందేమాతరం ఫౌండేషన్ లో వివేకానంద స్వామి జన్మదిన పురస్కరించుకొని జాతీయ యువజన దినోత్సవ సందర్భంగా యువతకు స్ఫూర్తి నిచ్చి సాధికారిక అందించిన ఆయన బోధనలకు నివాళు లర్పించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పి డి జి లయన్ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ స్వామి వివేకానంద బోధనలు వారి తత్వాలు యువతకు ఆదర్శమని, యువత చెడు వ్యసనాలకు గురికాకుండా సక్రమ మార్గంలో ప్రయాణించి దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించాల్సిన బాధ్యత యువతదేనని అన్నారు వారి బోధనలు సక్రమంగా అలవర్చుకొని దేశాభివృద్ధిలో యువత కీలకం కావాలని కోరారు లయన్ నవీన్ కుమార్ మాట్లాడుతూ ఏ దేశంలో నైతే యువత చురుకుగా, క్రమశిక్షణ కలిగిన పౌరులుగా ఉంటారో ఆ దేశం సర్వతోముఖాభివృద్ధి అభివృద్ధి చెందుతుందని అన్నారు పి జెడ్ సి లయన్ పి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థులు నిర్దేశించి మీరే భావిభారత పౌరులను మంచిగా చదువుకొని దేశానికి సేవ చేయాలన్నారు వారి ఆర్థిక సహాయంతో విద్యార్థులకు ప్యాడ్స్ పెన్నులు స్వీట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి లయన్ రమేష్ కోశాధికారి లయన్ శంకర్ మరియు వందేమాతరం నిర్వాహకులు విద్యార్థులు పాల్గొన్నారు.


On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT NO.51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN: 523225. Mobile: 9494177939, RNI: APTEL 16448. e-mail: rkreport9@gmail.com. E-Paper: shanmukhavelugu.com